## క్లుప్తంగా

### నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**హన్మకొండ:** హనుమకొండలోని పలు ప్రాంతాల్లో ఈనెల 13న విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని టీజీ ఎన్పీడీసీఎల్ హనుమకొండ టౌన్ డీఈ జి.సాంబరెడ్డి తెలిపారు. మర్కజీ స్కూల్, మెటర్నటీ ఆస్పత్రి ప్రాంతాల్లో ఉదయం 8 నుంచి 9 గంటల వరకు, సిక్కువాడ, కిషన్‌పుర ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి 10 గంటల వరకు, ప్రశాంత్‌నగర్, సిద్ధార్థనగర్, పీజీఆర్ అపార్టమెంట్స్, అన్సారి ట్రస్టు, గాయత్రినగర్ ప్రాంతాల్లో ఉదయం 8 నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే, వరంగల్‌లోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగనుందని ఎన్పీడీసీఎల్ వరంగల్ టౌన్ డీఈ ఎస్.మల్లికార్జున్ తెలిపారు. గోవిందరాజుల గుట్ట, గిర్మాజీపేట, సీకేఎం ఆస్పత్రి, కూరగాయల మార్కెట్, పండ్ల మార్కెట్, లక్ష్మీపూర్, రాధిక టాకీస్, రాముల్లావాడ, జేపీఎన్ రోడ్డు, మండి బజార్, బంధిల్ శెట్టి ప్రాంతాల్లో ఉదయం 8 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

### శ్వేతార్కుడిని దర్శించుకున్న ఏసీపీ ప్రశాంత్ రెడ్డి



**కాజీపేట:** కాజీపేట స్వయంభూ శ్వేతార్క మూలగణపతి దివ్యక్షేత్రాన్ని ఏసీపీ పింగిళి ప్రశాంత్ రెడ్డి సోమవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఏసీపీగా పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం కుటుంబ సమేతంగా ఆలయానికి రాగా, వైదిక కార్యక్రమాల నిర్వాహకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయం ఆవరణలోని 29 దేవతామూర్తులను ఏసీపీ సందర్శించారు. అనంతరం ఆయనను స్వామి వారి శేషవస్త్రాలతో ఆలయ ప్రధాన అర్చకుడు సాయికృష్ణ శర్మ సన్మానించారు.

### ఉత్తమ జర్నలిస్టుగా వహీద్ గుల్షన్

**న్యూశాయంపేట:** రాష్ట్రస్థాయి ఉత్తమ జర్నలిస్టుగా వరంగల్‌కు చెందిన ఉర్దూ సీనియర్ జర్నలిస్టు వహీద్ గుల్షన్ ఎంపికయ్యారు. హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ప్రభుత్వ సలహాదారుడు మాజీ మంత్రి షబ్బీర్‌అలీ చేతుల మీదుగా అవార్డుతో పాటు ప్రశంస పత్రం, రూ.10 వేల నగదును గుల్షన్ అందుకున్నారు.

### చేతిపంపు ఏర్పాటు



**మడికొండ:** వేసవికాలం దృష్ట్యా నీటి ఎద్దడి తలెత్తకుండా గ్రేటర్ వరంగల్ పరిధిలోని 64వ డివిజన్ మడికొండ అంబేడ్కర్ కాలనీలో బాల వికాస సంస్థ ఆధ్వర్యంలో చేతిపంపు ఏర్పాటు చేశారు. ఆ చేతి పంపును మాజీ కార్పొరేటర్ తొట్ల రాజుయాదవ్ సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బైరి లింగమూర్తి, పీఏసీఎస్ దర్గా సొసైటీ డైరెక్టర్ దువ్వ శ్రీకాంత్, బిల్లా రవీందర్, అప్పి, జిట్టా చంటి, దాసరి వీరేష్, నరేష్, బాల వికాస ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

### అనాథ వృద్ధులను ఆదరించాలి



**ఖిలా వరంగల్:** సేవా దృక్పథంతో ప్రతిఒక్కరూ అనాథ వృద్ధులను అక్కున చేర్చుకొని సేవ చేయాలని వరంగల్ వాసవి క్లబ్ అధ్యక్షుడు తోనుపునూరి వీరన్న సూచించారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ జాతీయ అధ్యక్షుడు ఇరుకుల్ల రామకృష్ణ ఆదేశాల మేరకు వరంగల్ గవిచర్ల రోడ్డులోని ఎలగందుల వృద్ధాశ్రమంలో ప్రధాన కార్యదర్శి గన్ను సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో వృద్ధులు, వితంతువులకు సోమవారం చీరలు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉప్పాల వెంకటేశ్వర్లు, సిరపురం రామచంద్రయ్య, ఎలగందుల లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

### గోవిందాద్రి గిరి ప్రదక్షిణ



**వరంగల్ చౌరస్తా:** వైశాఖ శుద్ధ పూర్ణిమ సందర్భంగా గోవిందాద్రి గిరి ప్రదక్షిణ కార్యక్రమం ఆలయ కమిటీ చైర్మన్ మడిపల్లి సంజీవరావు ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం జరిగింది. స్థానిక కార్పొరేటర్ చింతకుల అనిల్, స్థానిక పెద్దలు సునీల్, జారతి రమేష్, జారతి శ్రీనివాస్, శ్రీనివాస్, రంజిత్ కుమార్, సాయి, తోట పూర్ణ చందర్, అనువంశిక అర్చక స్వాములు హాజరయ్యారు.

# విద్యానగర్‌లో అపరిశుభ్రం

- పలు కాలనీల్లో పారిశుద్ధ్యం అస్తవ్యస్తం
- చెత్త తొలగింపులో బల్దియా విఫలం
- పట్టించుకోని అధికార యంత్రాంగం

**ఖిలా వరంగల్:** నగర పాలక సంస్థ అధికారుల పర్యవేక్షణ లోపం ప్రజలకు శాపంగా మారింది. వరంగల్ 39వ డివిజన్ విద్యానగర్‌లో సుమారు 5వేల మంది ఓటర్లు ఉన్నారు. ఇక్కడ పారిశుద్ధ్యంపై అధికారుల పర్యవేక్షణ కరువైంది. పారిశుద్ధ్య పనులు చేపట్టకపోవడంతో ఏ వీధిలో చూసినా భారీగా చెత్తా చెదారం దర్శనమిస్తోంది. ఎక్కడి చెత్త అక్కడే ఉండిపోవడంతో పందులు, పశువులు, దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. మురుగునీటి కాల్వల నుంచి తీసిన వ్యర్థాలు, చెత్తాచెదారాన్ని వెంటనే తరలించకుండా వారాల తరబడి ఉంచడంతో దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పలు కాలనీల్లో డ్రెయినేజీలు నిండడంతో మురుగునీరు ముందుకు వెళ్లే పరిస్థితి లేదు. ఖాళీ స్థలాల్లో చెత్తను వేయడంలో అవి డంపింగ్ కేంద్రాలను తలపిస్తున్నాయి.





విద్యానగర్‌లో ఖాళీ స్థలాలు, డ్రెయినేజీల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం, వ్యర్థాలు

#### దుర్వాసనతో తీవ్ర ఇక్కట్లు



అంతర్గత రోడ్లపై ఇరువైపులా ఉన్న డ్రెయినేజీల్లో చెత్తాచెదారం పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. దాంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నా పట్టించుకోవడం లేదు. ఉన్నతాధికారులు దృష్టి సారించి ఎప్పటికప్పుడు మురుగునీటి కాలువలను శుభ్రం చేయాలి.

**- ఎనుకంటి రాజు, విద్యానగర్**

#### గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేసినా..



విద్యానగర్‌లోని పలు కాలనీల్లోని ఖాళీ స్థలాలు డంపింగ్ కేంద్రాలు మారాయి. పారిశుద్ధ్య సిబ్బంది 15రోజులకు ఒక్కసారైనా డ్రెయినేజీలను శుభ్రం చేయడం లేదు. వ్యర్థాలు పేరుకుపోవడంతో దోమలు వృద్ధిచెంది రోగాల బారిన పడుతున్నాం. గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు.

**- మంజుల, ఫోర్ట్‌రోడ్డు వరంగల్**

# ఆ పథకాన్ని అక్షయపాత్రకు ఇవ్వొద్దు



ధర్నా చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

**హన్మకొండ / విద్యారణ్యపురి:** మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయపాత్రకు ఇవ్వొద్దని సీఐటీయూ హనుమకొండ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ డిమాండ్ చేశారు. హనుమకొండ వడ్డేపల్లి రోడ్డులోని హనుమకొండ మండల విద్యాశాఖాధికారి కార్యాలయం ఎదుట సీఐటీయూ, తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన పథకం కార్మికులు సోమవారం ధర్నా చేశారు. అనంతరం ఎంఈఓ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ నిడిగొండ రజిత మాట్లాడుతూ 23 ఏళ్లుగా ప్రభుత్వ పాఠశాల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని వండి పెడుతున్న వారిని కాదని, ఆకస్మాత్తుగా అక్షయపాత్రకు అప్పగించాలని జిల్లా విద్యాశాఖ అధికారి, కలెక్టర్ నిర్ణయం తీసుకోవడం దారుణమన్నారు. దీనిమీదే ఆధారపడి బతుకుతున్న 600 మంది మధ్యాహ్న భోజన కార్మికులు రోడ్డున పడుతారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఆలోచన, నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకొని పాత పద్ధతిలో కొనసాగించాలని వారు సూచించారు. నెలల తరబడి బిల్లులు రాకపోయినా విద్యార్థులకు వంటచేసి మధ్యాహ్న భోజనాన్ని కార్మికులు వండి పెడుతున్నారని గుర్తుచేశారు. మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయపాత్రకు ఇవ్వొద్దని కోరుతూ మధ్యాహ్నభోజన కార్మికుల యూనియన్ బాధ్యులు వరంగల్ ఎంపీ కడియం కావ్యకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో శాంత, సక్కుబాయి, కవిత, రాణి, స్వప్న, విజయ, పర్వీన్, శారద, సరిత, వసుంధర, తస్లీం, సరిత, రజిత తదితరులు పాల్గొన్నారు.

### ఆర్థిక సాయం అందజేత



**హన్మకొండ:** మాజీ సైనికోద్యోగి, లాన్స్ నాయక్ మొగిలిచెర్ల శ్రీనివాస్ కుటుంబానికి మాజీ సైనికులు ఆర్థిక చేయూతనందించారు. వరంగల్ కాశిబుగ్గకు చెందిన శ్రీనివాస్ కాజీపేట ఎఫ్‌సీఐలో సెక్యూరిటీ ఉద్యోగిగా పనిచేస్తూ ఈనెల 3న గుండెపోటుతో మృతి చెందారు. ఈమేరకు సోమవారం పెద్ద కర్మ జరగగా, మాజీ సైనికుల కుటుంబాల సురక్ష పథకం నుంచి రూ.22,800 చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో మాజీ సైనికులు సామల ప్రభాకర్, మల్లేశం, గుర్రం ప్రభాకర్, తేరాల రమేష్ బాబు, తొటం భిక్షపతి, ఇమ్మడి కృష్ణమూర్తి పాల్గొన్నారు.

### ఎన్‌సీసీ కేడెట్ల మాక్‌డ్రిల్



**కేయూ క్యాంపస్:** యుద్ధ సమయంలో బాంబింగ్ జరిగినప్పుడు, ఇతర ప్రమాదాలు సంభవించినప్పుడు ఎన్‌సీసీ కేడెట్లు ఎలా స్పందించాలో తెలుపుతూ హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల పదో తెలంగాణ బెటాలియన్ వరంగల్ గ్రూప్ ఆధ్వర్యంలో సోమవారం మాక్‌డ్రిల్ నిర్వహించారు. కళాశాల ఆవరణలో ఎన్‌సీసీ ఆర్మీవింగ్ అధికారి డాక్టర్ స్వామిశాడ, 50 మంది ఎన్‌సీసీ కేడెట్లతో అవగాహన కల్పించారు. మాక్‌డ్రిల్‌లో పాల్గొన్న వారిని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ రెహమాన్ అభినందించారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రజావాణి

**టీజీ ఎన్పీడీసీఎల్ వరంగల్ ఎస్ఈ గౌతంరెడ్డి**

**హన్మకొండ:** విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ప్రతీ సోమవారం విద్యుత్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు టీజీ ఎన్పీడీసీఎల్ వరంగల్ సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ కె.గౌతంరెడ్డి తెలిపారు. 2024 జూన్ 17న ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. వరంగల్ జిల్లాలో విద్యుత్ ప్రజావాణిలో ఇప్పటి వరకు 849 ఫిర్యాదులు రాగా, 748 పరిష్కరించామని ఆయన సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వినియోగదారుల విద్యుత్ బిల్లుల సమస్యలు, మీటర్ల సమస్యలు, విద్యుత్ సరఫరాలో హెచ్చుతగ్గులు, కేటగిరీ, పేరు మార్పు, ప్రమాద భరితంగా ఉన్న స్తంభాలు తదితర విద్యుత్ సమస్యలపై ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. సమస్య తీవ్రతను బట్టి అప్పటికప్పుడే లేదా సమయం తీసుకొని పరిష్కరిస్తామన్నారు. దీని ద్వారా అధికారులు, వినియోగదారుల మధ్య సత్సంబంధాలు పెరుగుతాయని తెలపారు.. సెక్షన్ ఆఫీస్, సబ్ డివిజన్, డివిజన్ కార్యాలయాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, సర్కిల్ కార్యాలయంలో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ ప్రజావాణి నిర్వహించి ఫిర్యాదులు స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని కోరారు.

# మిర్చి కల్లాలపై చర్య తీసుకోండి



సీఐకి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

**వరంగల్:** మిర్చి కల్లాల వద్ద తొడిమెలను తగులబెడుతూ ప్రజలను అనారోగ్యానికి గురిచేస్తున్న మిర్చి కల్లాల యాజమాన్యంపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని స్థానిక నాయకులు కోరారు. ఈమేరకు ఏనుమాముల సీఐ రాఘవేందర్‌కు కాంగ్రెస్ పార్టీ 14వ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ మిర్చి తొడిమెలను జనావాసాల్లో తగలబెట్టడం వల్ల ప్రజలు శ్వాసకోశ, దగ్గు, దమ్ము, టీబీ, ఆస్తమా వంటి వ్యాధులతో పాటు కంటి సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇటీవల లాలా ట్రేడర్స్ సంస్థ మిర్చి తొడిమెలను తగలబెట్టడం వల్ల భారీగా మంటలు లేవడంతో తాము పోలీసుల సహకారంతో అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించి అతి కష్టంమీద మంటలను అదుపు తీసుకొచ్చినట్లు గుర్తుచేశారు. కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు ముదుసు నరసింహ, ఈర్ల రాజేందర్, మచ్చర్ల స్టాలిన్, పిట్ట నగేష్, ల్యాగల భిక్షపతి, ఓర్సు అంజయ్య, సారంగం, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా రేణుకాఎల్లమ్మ బోనాలు

**మడికొండ:** మడికొండలో గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుకాఎల్లమ్మతల్లి బోనాలను సోమవారం వైభవంగా నిర్వహించారు. తాటివనంలో ఉన్న ఎల్లమ్మ తల్లి ఆలయానికి డప్పుసప్పుళ్ల మధ్య బోనాలతో రాత్రి తరలివెళ్లి సమర్పించారు. మంగళవారం ఉదయం యాటపోతులతో అమ్మవారికి మొక్కులు సమర్పించనున్నట్లు సంఘం పెద్దలు తెలిపారు. కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు మాచర్ల రాజు, డైరెక్టర్లు బుర్ర రవి, మాచర్ల రమేష్, బొల్లికొండ రవీందర్, బైరి సాంబరాజు, తండ శంకర్, మోడెం రాజేందర్, మునిగాల ప్రభాకర్, సంఘం సభ్యులు బుర్ర రాజ్‌కుమార్, శ్రీధర్, బొల్లికొండ వినోద్, లింగయ్య, 46, 64వ డివిజన్ల కార్పొరేటర్లు మునిగాల సరోజన, ఆవాల రాధికరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ఆలయానికి బోనాలతో వెళ్తున్న మహిళలు

# బహిరంగ సభను విజయవంతం చేయాలి



సమావేశంలో పాల్గొన్న సంఘాల ప్రతినిధులు

**న్యూశాయంపేట:** కేంద్రం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ చట్టం –2025కు వ్యతిరేకంగా వక్ఫ్ బచావో – దస్తూర్ బచావో పేరుతో ఈనెల 18న వరంగల్ ఇస్లామియా కళాశాల మైదానంలో సాయంత్రం జరగనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ఉమ్మడి వరంగల్ జిల్లా బాధ్యుడు మౌలానా ఫసియొద్దీన్ ఖాస్మీ పిలుపునిచ్చారు. హనుమకొండ ములుగురోడ్డులోని ముస్లిం కమ్యూనిటీ సెంటర్‌లో గ్రేటర్ వరంగల్ పరిధిలోని వివిధ స్వచ్ఛంద సంస్థలు, సంఘాల బాధ్యులతో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మంగళవారం సాయంత్రం ములుగురోడ్డు ఎంసీసీ భవనంలో ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని వివిధ పార్టీల అధ్యక్ష, కార్యదర్శులు, ప్రజాసంఘాలు, విద్యార్థి సంఘాలు, సామాజిక సంస్థల బాధ్యులతో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు. సమావేశంలో మౌలానా అతీఖుర్ రహమాన్, అబ్దుల్ సుభాన్, సమియుల్లా, అబ్దుల్ ఖుద్దూస్, సమద్, మహ్మద్ అలీ జుబేర్, సయ్యద్ సుభాన్, ఫైజుల్లా, మహమూద్, ఖలీల్ అహ్మద్, జుబేర్ మహ్మద్, సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

# బుద్ధుడి బోధనలు అనుసరణీయం



బుద్ధుడి విగ్రహం వద్ద మాట్లాడుతున్న ఎమ్మెల్యే



పుస్తకాలను ప్రదర్శిస్తున్న రాజ్‌కుమార్, తదితరులు

- వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు

**విద్యారణ్యపురి:** గౌతమ బుద్ధుడి బోధనలు అనుసరణీయమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు అన్నారు. బుద్ధ పౌర్ణమిని పురస్కరించుకొని హనుమకొండలోని అంబేడ్కర్ సెంటర్‌లో బుద్ధుని విగ్రహానికి పూలమాలలు వేసి సోమవారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమానత్వం, ప్రేమ, దయ, సహనం బోధించిన గౌతమ బుద్ధుడు నడిచిన సత్యం, కరుణ మార్గం తామందరికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. కార్యక్రమంలో అల్‌మాల స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ వెంకటేశ్వర్లు, బాధ్యులు డాక్టర్ కొంగర జగన్, మోహన్, రాతు రమేష్, సారంగపాణి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

**బుద్ధుడి బోధనలు స్ఫూర్తిదాయకం**

**కేయూ క్యాంపస్:** విశ్వమానవాళికి ప్రేమ, సహనం, అహింస, శాంతిని పంచిన గౌతమ బుద్ధుడు బోధనలు స్ఫూర్తిదాయకమని కేయూ ఫార్మసీ కళాశాల డీన్, ప్రొఫెసర్ ప్రొఫెసర్ గాదె సమ్మయ్య కొనియాడారు. హనుమకొండ వల్బాపూర్‌లోని ఎస్ఆర్ఆర్ ఫార్మసీ కళాశాలలో బుద్ధ పూర్ణిమ వేడుకలకు నిర్వహించారు. ఎస్ఆర్ఆర్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆగయ్య, వైస్ ప్రిన్సిపాల్ కరుణాకర్ రెడ్డి, హెచ్ఓడీ పరమేశ్వర్ పాల్గొన్నారు.

**గౌతమ బుద్ధుడి పుస్తకాల ప్రదర్శన**

గౌతమ బుద్ధుడికి సంబంధించిన పుస్తకాలను కాకతీయ యూనివర్సిటీ గ్రంథాలయంలో సోమవారం ప్రదర్శించారు. తొలుత ప్రాంగణంలోని బుద్ధుడి విగ్రహానికి కేయూ హాస్టళ్ల డైరెక్టర్ ప్రొఫెసర్ ఎల్ పీ.రాజ్‌కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గణితశాస్త్ర విభాగం అధిపతి డాక్టర్ ఆర్.భారవిశర్మ, అధ్యాపకులు డాక్టర్ సోమయ్య, లైబ్రరీ అసిస్టెంట్ తేజావత్ జావేర్, లైబ్రరీ ఇన్‌చార్జ్ ప్రభాకర్ పాల్గొన్నారు.

# రహదారి వెంట ఉన్న షెడ్ల తొలగింపు



దుకాణాలను తొలగిస్తున్న అధికారులు

- మున్సిపల్ సిబ్బందితో చిరు వ్యాపారుల వాగ్వాదం

**కాజీపేట:** కాజీపేట పట్టణంలో ఫుట్‌పాత్‌లను ఆక్రమించిన చిరు వ్యాపారులపై మున్సిపల్ అధికారులు సోమవారం కన్నెర్రజేశారు. ఏసీపీ రజిత ఆధ్వర్యంలో జేసీబీ సహాయంతో అనధికారికంగా ఫుట్‌పాత్‌లపై ఏర్పాటు చేసిన షెడ్లను తొలగించారు. గత కొద్దికాలంగా ఫుట్‌పాత్‌ల ఆక్రమణలను తొలగించాలంటూ విన్నస్తున్నప్పటికీ వ్యాపారులు పట్టించుకోకపోవడంతో అధికారులే రంగంలోకి దిగి కూల్చివేతలు చేపట్టారు. కాజీపేట చౌరస్తా నుంచి బాపూజీనగర్ కూరగాయల మార్కెట్ వరకు రహదారికి ఇరువైపులా ఉన్న ఇంటి యజమానులు రేకుల షెడ్‌లను ఏర్పాటు చేసుకుని చిరు వ్యాపారులకు కిరాయిలకు ఇచ్చారు. నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే జాతీయ రహదారి కావడంతో తరచూ ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోంది. ఈక్రమంలో కూల్చివేతలను చేపట్టిన మున్సిపల్ అధికారులతో చిరు వ్యాపారులు వాగ్వాదానికి దిగారు. గతంలో కాజీపేట చౌరస్తాలో చిరువ్యాపారుల అడ్డాలను తొలగించి మళ్లీ అవకాశం ఎలా ఇచ్చారని, ఇప్పుడు తమవి ఎందుకు తొలగిస్తున్నారని నిలదీశారు. అయినప్పటికీ రహదారిపై ఉన్న షెడ్లను అధికారులు తొలగించడం చర్చనీయాంశంగా మారింది. కార్యక్రమంలో టీపీఎస్‌లు రోజారెడ్డి, వెంకటరమణ, డీఆర్ఎఫ్ సభ్యులు పాల్గొన్నారు.

# నర్సింగ్ ఆఫీసర్ల సేవలు కీలకం

- ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ కిశోర్

**ఎంజీఎం:** వైద్యరంగంలో నర్సింగ్ ఆఫీసర్ల సేవలు కీలకమని ఎంజీఎం ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిశోర్ అన్నారు. ప్రపంచ నర్సింగ్ డేను పురస్కరించుకొని ఐఎన్‌టీయూసీ –3194 యూనియన్ ఎంజీఎం బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలను కిశోర్‌తో పాటు ఆర్ఎంఓలు డాక్టర్ శశికుమార్, వాసం శ్రీనివాస్, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు, ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ బత్తిని సుదర్శన్‌గౌడ్ ముఖ్యఅతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. నైటింగేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సుదర్శన్‌గౌడ్ మాట్లాడుతూ ఎంజీఎం ఆస్పత్రిలోని నర్సింగ్ ఆఫీసర్లు, ఇతర ఉద్యోగుల సమస్యలను వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ తిరుమల దేవి, నలినీ, దీప్తి, పద్మలత, నాగలక్ష్మి, సునీత, సుధావాణి, నిర్మల మేరి, ఐఎన్‌టీయూసీ ఎంజీఎం బ్రాంచ్ జనరల్ సెక్రటరీ ప్రీతిసజనీ, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండీ సల్మా, కోశాధికారి రాజ్యలక్ష్మి, అసోసియేట్ ప్రెసిడెంట్ కార్తీక్, జిల్లా జనరల్ సెక్రటరీ వీరేందర్, వరంగల్ జిల్లా ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నార్ల వేణు, జూనియర్ నర్సింగ్ ఆఫీసర్లు శివపార్వతి, సుజీవన్, సందీప్, అనిల్, పద్మ, వందన, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సూపరింటెండెంట్ కిశోర్

## సంక్షిప్తంగా

**ఒకరిపై కేసు నమోదు**

**మడికొండ:** మహిళ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ఓ వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు మడికొండ ఇన్‌స్పెక్టర్ కిషన్ తెలిపారు. మడికొండ ఎంఎస్ఆర్ కాలనీకి చెందిన ఓ మహిళ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన అదే కాలనీకి చెందిన అక్కనపెల్లి నాగరాజుపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. గతంలోనూ అతడు అలాగే ప్రవర్తించాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వివరించారు.

**వీర జవాన్లకు కొవ్వొత్తులతో నివాళి**

**హన్మకొండ:** ఆపరేషన్ సిందూర్‌లో అమరులైన వీర జవాన్లకు నగరవాసులు కొవ్వొత్తులతో నివాళి అర్పించారు. ఆపరేషన్ సిందూర్‌లో తెలుగు తేజం మురళీనాయక్‌తో సహా మరికొందరు జవాన్లు విరోచిత పటిమ కనబరిచి వీరమరణం పొందారు. వారిని స్మరిస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని హనుమకొండ సమ్మయ్యనగర్ వాసులు సమ్మయ్య నగర్ నుంచి గోపాల్‌పూర్ క్రాస్ వరకు కొవ్వొత్తులతో సోమవారం రాత్రి ర్యాలీ నిర్వహించి నివాళి అర్పించారు. కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు బంక సరళ, బంక సంపత్ యాదవ్, వాంకుడోతు వెంకన్న, పాల్సన్, అనిల్, వెంకన్న, కాలనీ వాసులు పాల్గొన్నారు.

**ఖిలా వరంగల్:** వీరమరణం పొందిన మురళీనాయక్‌కు నివాళి అర్పించారు. ఈమేరకు కరీమాబాద్‌లో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్లి రవి, వినయ్, నాగరాజు, భాస్కర్, వెంకన్న, నరేష్, కవిత, డాక్టర్ కృష్ణవేణి, రజిత, సాహితి, స్వప్న, పద్మ, అన్నపూర్ణ, శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

**కార్మిక బంధు నాయిని నరసింహారెడ్డి**

**హన్మకొండ:** మాజీ మంత్రి నాయిని నర్సింహారెడ్డి.. కార్మిక బంధు అని బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ కొనియాడారు. నాయిని నర్సింహారెడ్డి జయంతి సందర్భంగా హనుమకొండ బాలసముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి సోమవారం నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ కోఆర్డినేటర్ పులి రజనీకాంత్, నాయకులు నయీమొద్దీన్, పరశు రాములు, రాజు, రాజ్‌కుమార్, వెంకన్న, రమేష్, మహేష్, రఘు, శ్రీకాంత్, సృజన్, అనిల్, రామ్మూర్తి, వీరు, సంపత్, సారయ్య, దేవమ్మ పాల్గొన్నారు.

**దాహార్తి తీర్చడమే జలదాన లక్ష్యం**

**ఖిలా వరంగల్:** వేసవి దృష్ట్యా ప్రయాణికుల దాహాన్ని తీర్చడమే జలదాన లక్ష్యమని వన్నాల అరవింద్ కుమార్ సమైఖ్య ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వన్నాల వెంకటరమణ, బీజేపీ నేత ఎర్రబెల్లి ప్రదీప్‌రావు అన్నారు. ఈమేరకు వరంగల్ రైల్వే స్టేషన్ ప్రాంగణంలో జలదానం కేంద్రాన్ని వారు సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు పరమేశ్వర్, రత్నం సతీష్, దీన్‌దయాళ్, మైదం సుదర్శన్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

**అడ్లూరి వెంకటేశ్వర్లుకు సన్మానం**

**విద్యారణ్యపురి:** ఏపీలోని ఏలూరులో శ్రీశ్రీకళావేదిక ఆధ్వర్యంలో ప్రపంచ సాహితీ సంబరాల్లో హనుమకొండకు చెందిన ఉపాధ్యాయుడు అడ్లూరి వెంకటేశ్వర్లు ఆదివారం పాల్గొని విశ్వశాంతిని వివరిస్తూ తనదైన శైలిలో ఆలపించిన కవిత అందరినీ అలరించింది. ఈక్రమంలో ఆయన తెలంగాణ కీర్తిని చాటి చెప్పారు. ఈ సందర్భంగా సాహితీ సభలో వెంకటేశ్వర్లును అంతర్జాతీయ సాహితీసభ చైర్మన్ కత్తిమండ ప్రతాప్, కన్వీనర్ రమావతి, బాధ్యులు ఈశ్వరిభూషణం, డాక్టర్ పార్థసారథి సన్మానించారు.

**ప్రొఫెసర్ ఈసం నారాయణకు సన్మానం**

**కేయూ క్యాంపస్:** ములుగు జిల్లాలోని సమ్మక్క సారక్క ట్రైబల్ యూనివర్సిటీ లోగో రూపకల్పన కమిటీలో సభ్యుడిగా నియమితులైన కేయూ జువాలజీ విభాగం ప్రొఫెసర్ ఈసం నారాయణను కాకతీయ యూనివర్సిటీలో సోమవారం సన్మానించారు. కార్యక్రమంలో కేయూ స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ ప్రొఫెసర్ వెంకయ్య, అల్‌మాల స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర్లు, బాధ్యుడు డాక్టర్ కొంగర జగన్ పాల్గొన్నారు.

**సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి**

**వరంగల్ అర్బన్:** ఈనెల 20న తలపెట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులను సీఐటీయూ నాయకులు కోరారు. ఈమేరకు బల్దియా ప్రధాన కార్యాలయం ఆవరణలో, దేశాయిపేట ఫిల్టర్‌బెడ్ వద్ద వేర్వేరుగా సమ్మె వాల్‌పోస్టర్లను సోమవారం ఆవిష్కరించారు.

**సమ్మె వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ**

**ఖిలా వరంగల్:** సమ్మె వాల్‌పోస్టర్లను వరంగల్ శివనగర్‌లోని సీపీఐ తమ్మెర భవనంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ మాట్లాడుతూ సార్వత్రిక సమ్మెకు కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

**ఉరేసుకొని వృద్ధుడి ఆత్మహత్య**

**ఖిలా వరంగల్:** మద్యానికి బానిసై అనారోగ్యంతో ఎస్ఆర్ఆర్ తోటకు చెందిన శాబాదు రవికుమార్ (60) జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన సోమవారం ఎస్ఆర్ఆర్‌తోటలో చోటు చేసుకుంది. మృతుడి భార్య విజయ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెంకటరత్నం తెలిపారు.

# పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ల అందజేత

**ఖిలా వరంగల్:** వరంగల్ రైల్వేస్టేషన్ పరిధిలో ప్రయాణికులు పోగొట్టుకున్న ఆరు మొబైల్ ఫోన్లను బాధితుల ఫిర్యాదు మేరకు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా కనిపెట్టి స్వాధీనం చేసుకున్నారు. ఈమేరకు జీఆర్పీ పోలీస్ స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ పి.సురేందర్ చేతుల మీదుగా బాధితులకు ఫోన్లను సోమవారం అందజేశారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వేణు, కానిస్టేబుల్ రాము పాల్గొన్నారు.

**కాజీపేట:** మూడు నెలల క్రితం రైలులో పోగొట్టుకున్న ఐ-ఫోన్‌ను కాజీపేట రైల్వే పోలీసులు గుర్తించి బాధితుడికి సోమవారం అప్పగించారు. మంచిర్యాల జిల్లాకు చెందిన ఆర్.నరేష్ మూడు నెలల క్రితం రైలులో కాజీపేట ప్రాంతానికి వచ్చారు. ఆ సమయంలో ఫోన్ కనిపించకపోవడంతో ఫిర్యాదు చేయగా, ఆ ఫోన్‌ను గుర్తించి స్వాధీనం చేసుకుని బాధితుడికి జీఆర్పీ స్టేషన్‌లో సీఐ నరేష్‌కుమార్ అప్పగించారు. ఈ కేసును ఛేదించిన హెడ్ కానిస్టేబుల్ వెంకటరెడ్డి, కానిస్టేబుళ్లు ఉపేందర్, హరి, స్రవంతిని సీఐ అభినందించారు.